


**రూ.65 లక్షల విలువైన 22 క్వింటాల నకిలీ పత్తి విత్తనాలు సీజ్**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 11 జూన్ , 2025 | పేజీలు : 06

# తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు

## దమ్ము ధైర్యం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలవండి

## బిఆర్ఎస్ నాయకులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సవాల్



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** బిఆర్ఎస్ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలవాలని, ఆలేరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ శ్రేణులు అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడుతున్నారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఇందిరమ్మ గృహ నిర్మాణం మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చితే కాంగ్రెస్ పార్టీ అంచలంచలుగా అభివృద్ధి చేస్తుందని అన్నారు. 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ బిఆర్ఎస్ నాయకులు కావాలని అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో రుణమాఫీ సంవత్సరానికి 25 శాతం చొప్పున నాలుగైదు సంవత్సరాలు ఇస్తే వడ్డీలకు కూడా సరిపోలేదని రేవంత్ రెడ్డి హయాంలో ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. ప్రస్తుతం మోటకొండూర్ మండలానికి 400 ఇండ్లు మంజూరు చేసినట్లు, మిగతావారికి కూడ రెండో విడుతలో మంజూరు అవుతందని ఎవరు అదైర్యపడవద్దని అన్నారు. ఇండ్ల మంజూరులో ఎవరికీ ఒక్క రూపాయి కూడ ఇవ్వవద్దని, అవినీతి అక్రమాలకు తావు లేదని ఎవరైన డబ్బులు అడ్గితే తనకు నేరుగా పోన్ చేయాలని అన్నారు. గత ప్రభుత్వం మండలం ఏర్పాటు చేసినప్పటికీ మండల కార్యాలయాల నిర్మాణం చేయలేదని, తన హయాంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరి చేయించినట్లు పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం జరుగుతుందని తెలిపారు. మండల అభివృద్ధి కోసం ప్రతిపక్షాలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు, ఎంపీడీవో ఇందిర, తాహసిల్దార్ నాగ దివ్య, ఏపిఎం సత్య నారాయణ, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు కొంత మోహన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ రంగయ్య, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు బోయిన ఝాన్సీ, బొట్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ చింతపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/చింతపల్లి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 15వ మండల మహాసభ మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్ లోని బీజే గార్డెన్లో ఘనంగా జరిగింది. ఈ మండల మహాసభలో సిపిఐ మండల నూతన కమిటీని ఆ పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ మహాసభలో మండల కార్యదర్శిగా పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా ఉజ్జిని అంజల్‌రావులతో పాటు కార్యవర్గ సభ్యులుగా పల్లపు లక్ష్మయ్య, మల్లోజు శేఖరాచారి, కొల్కులపల్లి కొండల్, వేముల బుచ్చయ్య, కొడిదుటి వెంకటయ్య, శంశోద్ధీన్‌లను ఎన్నుకున్నారు. వీరితో పాటు 40 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా మండల కార్యదర్శిగా పోలే వెంకటయ్య మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి, సహాయ కార్యదర్శులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ ఇచ్చే కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతూ ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కరం కోసం నిరంతరం ముందుండి పోరాడే కమ్యూనిస్టు పార్టీకి ప్రజలు మద్దతుగా నిలవాలని వారు కోరారు.

# యాద'గిరి'పై వ్యక్తిగత పిఆర్‌ఒలు



## సాధారణ భక్తులకు నిబంధనల వర్తింపు

## పిఆర్ఒల సంబంధీకులకూ పట్టింపేలేదు!

## సంప్రదాయ దుస్తులకు తిలోదకాలు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహుల ఆలయంలో స్వామివారి దర్శనాల చేయించేందుకు ప్రముఖులు వ్యక్తిగత పీఆర్వోల వ్యవస్థను రంగంలోకి దింపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులు వ్యక్తిగత పీఆర్వోలతో రాజకీయ ప్రాబల్యం ప్రదర్శిస్తున్నారు. వీరి మూలంగా ఆలయంలో విధించిన నిబంధనలు సాధారణ భక్తులకు కఠినతరం చేయగా ఆలయ అధికారులు, సిబ్బంది, భద్రత సిబ్బంది పీఆర్వోల విషయంలో మెతకవైఖరి ప్రదర్శిస్తున్నారు. ఒక్కోసారి వీరి తాలుక భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించకున్నా అంతరాలయంలోకి అనుమతిస్తూ... సామాన్య భక్తుల విషయంలో సిబ్బంది హంగామ సృష్టిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇక్కడ పని చేసే ఆలయ, భద్రత, సురక్ష సిబ్బంది పూర్తిగా దర్శనాలల్లో తరిస్తున్నారు.

**ప్రత్యేకంగా నియామకం..** మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రవేశపెట్టిన ఈ సాంప్రదాయం ఇప్పుడు రెట్టింపయ్యింది. రాష్ట్ర మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఇలా ప్రోటోకాల్ దర్శనాల పేరుతో ప్రత్యేకంగా తమ అనుయాయులను వ్యక్తిగత పీఆర్వోలుగా నియమించుకున్నారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఒకరిని, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇద్దరు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) మహిళ సురక్ష సిబ్బంది చలామణి అవుతుండగా ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య ముగ్గురు వ్యక్తులను నియమించుకున్నారు. ప్రజాప్రతినిధుల తరపునే కాక పీఆర్వోలకు సంబంధించిన కొంతమంది భక్తులు సంప్రాదాయ దుస్తులు లేకున్న అంతరాలయంలోకి అనుమతిస్తున్నారు. అదిగాక పశ్చిమ రాజగోపురం ద్వారా ప్రవేశానికి వెలుసుబాటు కల్పిస్తున్నారు. పీఆర్వోల ద్వారా దర్శించుకునే భక్తులు ఆలయం వెలుపలికి వచ్చే పశ్చిమ రాజగోపురం ద్వారా (క్యూలైన్ కు) ఎదురెళ్లి దర్శించుకుంటున్నారు. వీరి పరపతి మేరకు ఉచితంగా (ప్రజాప్రతినిధుల పేరుతో) గర్భగుడి గడప వద్ద ప్రత్యేక పూజలు, పరపతి మేరకు వేద ఆశీర్వచన మండపంలో ఆశీర్వచనాలు అందుతున్నాయి. కాగా, సాధారణ భక్తుల విషయంలో మాత్రం నిబంధనలు కఠినతరం చేస్తూనే తొందర పెడుతూ ముందుకు తోసేస్తారు. నిషేదాజ్ఞనలు తుంగలో తొక్కి ఆలయం, వేద మండపం ఎదురుగా సెల్ఫోన్లతో సెల్ఫీ ఫోటోలు కూడా దిగుతున్నారు. వ్యక్తిగత పరిచయాలతో బయటకు వెళ్లే దారి నుంచి భద్రత సిబ్బంది లోనికి సెల్ఫోన్లు అనుమతిస్తున్నారు.



**ప్రముఖుల సేవలో..** ఇక్కడ మూడు రకాల (భద్రత, ఆలయ, సురక్ష) సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారు. వీరే కాక ప్రభుత్వ, ప్రైవేట్ శాఖలకు చెందిన పీఆర్వోలు కూడా దర్శన సేవల్లో తరిస్తుంటారు. వ్యక్తిగత సంబంధాల మేరకు ప్రోటోకాల్ కార్యాలయం నుంచి సగం మందికే అనుమతులు పొందుతున్నట్లు తెలుస్తోంది. వీరి వెంట వచ్చిన భక్తులకు ఆలయంలో రాచమర్యాదలు అందుతున్నాయి. కాగా, బ్రేక్ దర్శనంలో కూడా భద్రత సిబ్బంది ఆలయ అధికారులతో కుమ్మక్కై టికెట్ లేకుండానే లోనికి వదిలేస్తున్నట్లు అరోపణలున్నాయి , వీరిని ఆశ్రయించిన భక్తుల నుంచి ధన, వస్తు రూపేనా వ్యక్తిగతంగా లబ్ది పొందుతున్నట్లు వినికిడి.

# మధ్యాహ్న భోజనం నాణ్యతగా వడ్డించాలి

**ప్రజాపక్షం/మునగాల:** ఈనెల 12 నుండి ప్రారంభ మవుతున్న ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజ నంను మరింత నాణ్యవంతంగా వడ్డించాలని మండల విద్యాధికారి పిడమర్తి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళ వారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు, శానిటేషన్ వర్కర్స్ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక హారం అందించాలని, పాఠశాలలో పరిసరాలు పరిశు భ్రంగా ఉంచాలని, టాయిలెట్స్ ను బాగు చేయాలని, ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.రవికుమార్, రాంమూర్తి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు రాజేంద్రప్రసాద్, కోటేశ్వరరావు, కార్మి కులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మమాట- అంగన్‌వాడీ బాట



**ప్రజాపక్షం/మునగాల:** అమ్మమాట అంగన్‌వాడీ బాట అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బెజవాడ సరిత అన్నారు. మంగళవారం మండలంలోని బరాఖత్ గూడెం గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ సెంటర్ ఆహ్వానించడం జరుగుతుందని, ఫ్రీస్కూల్ విద్యపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత, నాయకులు బోనాల కోటేష్, వివోఎ మాదాసు భాగ్యమ్మ, ఆశా వర్కర్లు బోనాల లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు కాలే సునిత, షేక్ షబాన, సుధారాణి, హమీదాబేగం, అంగ న్‌వాడీ ఆయాలు పాల్గొన్నారు.

# లక్ష్మినర్సింహారెడ్డి మృతి బాధాకరం

**ప్రజాపక్షం/కోదాడ:** పెన్షనర్స్ ముస్కుల లక్ష్మినర్సిం హారెడ్డి మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు అని ఆ సంఘుఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతరామయ్య అన్నారు. మంగళవారం కోదాడ పట్ట నంలోని పెన్షనర్స్ భవనంలో ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన లక్ష్మినర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఉత్తమ ఉపా ధ్యాయుడిగా ఎంతోమంది విదార్థులను ఉన్నత స్థానా నికి ఎదిగేందుకు అహర్నిశలు కృషి చేశారని, రిటైర్ మెంట్ అనంతరం కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియా డారు. యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, హనుమారెడ్డి, హమీద్‌ఖాన్, అమృతారెడ్డి, జగన్‌మోహ న్‌రావు, విద్యాసాగర్, శశిధర్ పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రభుత్వ పాఠశాలో కార్పోరేట్ స్థాయి విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీని వాసరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబా టలో భాగంగా ముత్యాలమ్మ వీధి, పోలీస్‌స్టేషన్ పక్క వీధి, ముస్లీం బజార్‌లో 5వ రోజు బడిబాట ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనంలో వారానికి మూడుగుడ్లు, రాగిజావ అందించడంతో పాటు మెడికల్ చెకప్, చదువుతోపాటు సంస్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరుగుతుందని తెలిపారు. కంప్యూటర్, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, డిజి టల్, ఎఐ కృత్రిమ మేధా అనుసందానంతో బోధన




జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో 571 మార్కులతో తాళ్లురి రేఖశ్రీ జిల్లా టాపర్‌గా నిలి చిందని గుర్తు చేశారు. అనంతరం వీధులలో కరప త్రాలు పంచిపెట్టారు. ఉపాధ్యాయులు లింగయ్య, రామకృష్ణ, పాండురంగచారి, బ్రహ్మనందం, జాన కిరాం, చిన్నప్ప, రవి, సురేష్ పాల్గొన్నారు.

# చెట్ల పెంపకంపై అవగాహన పెంచాలి

**ప్రజాపక్షం/చిట్యాలః** నూతన విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో మంగళవారం జరిగిని వన మహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభ మైన తరువాత ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయుడు ఒక మొక్కను నాటే విధంగా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. మొక్కలను నాటిన తరువాత వాటి సంరక్షణకు తగిన చర్యలు కూడా తీసుకోవాల న్నారు. వృక్షాల ప్రాముఖ్యత, వాటి ప్రాధాన్యత, ప్రయోజనాల గురించి విద్యార్థులకు బాల్య దశ నుండే నేర్పించాలని సూచించారు, వచ్చే నెలలో జరిగే హరిత హారం కార్యక్రమంలో అందరూ పాల్గొ



నాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రవణ్‌కుమార్, పాఠశాల సిబ్బంది పెద్ది పద్మ, నర్రా భిక్షంరెడ్డి, షమీమున్నీసాబేగం, ఎస్ జ్యోతి, కె మౌనిక, పి రమాదేవి, మాధవి, ఆసియా, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిషేధించి ఆరోగ్యంగా జీవించండి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సూర్యాపేట పట్టణ ప్రజలు పట్టణంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు ప్లాస్టిక్ వస్తువులను నిషేదించి క్యాన్సర్ లాంటి మహమ్మారి నుండి రక్షణ పొందాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున పట్ట ణంలోని 9వ వార్డు సైనికపూరి కాలనీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజలకు పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. మాజీ మున్సి పల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షకాలం దృ ష్ట్యా ప్రజలు తమ పరిసరాలలో, ఇండ్లలోనీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తమ ఇండ్లలోని చెత్తను తడి,పోడి చెత్తగా సేకరించి ఇంటి ముందుకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించా లని కోరారు. రోడ్లపై చెత్తను వేయవద్దని ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ సత్యా రావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, వార్డు అధి కారి సైదానాయక్, సయ్యద్ సమ్మి, టిఎంసి శ్వేత, నాగరాజు, జవాన్ ఖుమ్రు, కందిమళ్ల శేఖర్, మోప్మా సిబ్బంది, వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ సన్మాన సభకు దివ్యాంగులు తరలిరావాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** భారత అత్యున్నత పౌర పురస్కారమైన హైదరాబాద్ లో ఈ నెల 19 వికలాంగుల ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణ మాదిగకు నిర్వహించే సన్మాన సభకు తెలంగాణ నలుమూలల నుండి వికలాంగులు పెద్ద ఎత్తున తరలిరావాలని విహెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం మాదిగ, ఎంఆర్‌పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగలు పిలు పునిచ్చారు. అంబేద్కర్ భవనంలో జిల్లా స్థాయి విక లాంగుల హక్కుల పోరాట సమితి కార్యవర్గ సమా వేశం జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకటేష్ యాదవ్ అధ్య క్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా వికలాంగులు పెన్షన్ పొందుతున్న రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణలు నిలిచిపోతున్నాయని అన్నారు. దానికి కారణం ఈ రెండు రాష్ట్రాల్లో మంద కృష్ణ మాదిగ నడిపిన ఉద్యమ ఫలితమే అని అన్నారు. ఎంతోమంది ముఖ్యమంత్రులు రాజకీయ



వేత్తలు రాష్ట్రాన్ని పరిపాలించినప్పటికీ వికలాంగుల గురించి ఎవరు పట్టించుకోలేదన్నారు. ఈ సమావే శంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ ఎంఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదిగ మాల్లెపాక వెంకన్న ,విహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీనివాసులు, రెడ్డి మాస్ ఇంద్ర చౌదరి, జిల్లా అధ్యక్షురాలు కసిరెడ్డి చైతన్య రెడ్డి,చిలు ముల జలంధర్, ఏడుకొండ శంకర్,నారపాక శేష గిరి, ఎం నగేష్,బొడ్డు సైదులు,నాగమణి ఇంద్ర మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దావాఖాన ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/సూర్యాపేట:** వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవ లందించాలని జిల్లా కలెక్టర్ తేజ స్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని కుడ కుడ బస్తీ దావాఖానను మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. తదుపరి ఓపి, రిజిస్టర్, ఫార్మసి స్టోర్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఏమైనా మందులు కావాలంటే ముందుగానే తెలియజేయాలని సూచించారు. అక్కడ ఉన్నప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోని సిబ్బంది మంచిగా వైద్యం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిషా, ల్యాబ్ టెక్నిషియన్ రేవతి, స్టాప్‌నర్స్ రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.




# శుచి, శుభ్రతతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలి



**ప్రజాపక్షం/కోదాడ:** శుచి, శుభ్రతతో కూడిన మధ్యాహ్న భోజ నాన్ని వేడివేడిగా అందించాలని పాఠశాల ఆవరణలో టాయిలె ట్స్‌ను పరిశుభ్రంగా ఉంచాలని మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు, శానిటే షన్ వర్కర్స్‌కు జరిగిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే మధ్యాహ్న భోజన నిర్వహణ తీరుతెన్నులను, పరిసరాల పరిశు భ్రత, పాఠశాల పరిశుభ్రత, రుచి కరమైన నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉసుకుల రామారావు, జి.రాజు, డి.వెంకటే శ్వర్లు, రిసోర్స్‌పర్సన్ అజిముద్దీన్, మధ్యాహ్న భోజన కార్మికులు, శానిటరీ వర్కర్లు, సిఆర్‌పిలు సీతరాం, సురేష్, శ్రీను పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్‌ను బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం ఎంఆర్‌పిఎస్‌ను బలోపేతం చేయాలని ఎంఎస్‌పి జిల్లా ఉపా ధ్యక్షుడు, మండల ఇంచార్జీ పోలేని యాదయ్య మంగళవారం మండల కేంద్రంలోని పాలశీతలికరణ కేంద్రంలో జరిగిన ఎంఆర్‌పి ఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావే శంలో అన్నారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు ఏదుళ్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఈ సమావేశంను నిర్వహించారు. పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నిర్ణయం మేరకు ఎంఆర్‌పిఎస్ భవిష్యత్ ప్రయాణం అంత అసమానతలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా ముందుకు సాగాలని యాదయ్య అన్నారు. జూలై 07వ తేదిన ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన జెండాను ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించుకో వాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్, మండల ఉపాధ్యక్షుడు కూర సాలయ్య, సిపపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, అందుగుల జానయ్య, ఎలిమినేటి రాములు, గ్రామ శాఖల అధ్యక్షులు అందుగుల శ్రీను, గడ్డం గిరి, వస్కుల యాదయ్య, వస్కుల శ్రీను మాదిగలు తదిత రులు పాల్గొన్నారు.



## బిజెపి పట్టణ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ కమిటీని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ ఆదేశానుసారం భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరామ్ జిల్లా పార్టీ కార్యాలయంలో పట్టణ నూతన కమిటీని ప్రకటించారు. పట్టణ ఉపాధ్యక్షులు బెజ్జంకి రామకృష్ణారెడ్డి, ఊదరి లక్ష్మి, యాట వెంకట్, కొల్లోజు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు రాళ్ల బండి కృష్ణ చారి, ఉదత భాస్కర్, కార్యదర్శులు ఇండ్ల సత్యవతి, గుల్లన తిరుమలేష్, కొలిచెలిమి మల్లికార్జున్, కోశాధికారి నరాల రమేష్‌తో పాటు 33 మంది కార్యవర్గ సభ్యులతో కమిటీ ప్రకటన చేశారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని బాదలాపురం గ్రామానికి చెందిన పంతంగి రామస్వామి(85) వృద్ధాప్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మంగళవారం రామస్వామి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట చింత రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మట్టపల్లి సైదయ్యయాదవ్, పంతంగి సత్యనారాయణ, వెంకులు, రాము తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండల కేంద్రంలోని వేముల శ్రీను మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ అనిల్ కాంగ్రెస్ నాయకులు మురారి శెట్టి మల్లేశం, రంగ శ్రీను, తవిటి వెంకన్న, రాగటి సత్యనారాయణ, మోలుగురి సత్యనారాయణ, కొంగరి పరుషరాములు, తొండల అనిల్, రాచమల్ల ప్రసాద్, లోడి మహేష్, వేముల గణేష్, చేపూరి సోమేశ్వర్ సాయి, వింజమూరు నరసింహ, గట్టు జ్ఞానేశ్వర్, వేముల వెంకన్న, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి బాలుడు మృతి



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల పరిధిలోని నగారదుబ్బ తండా గ్రామంలోని కరంటోతు సిద్ధు (13) సోమవారం సాయంత్రం తోటి స్నేహితులతో కలిసి గ్రామ సరిహద్దులో ఉన్న మిట్టన్‌కుంట చెరువులో స్నానానికి వెళ్ళి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించాడు. మంగళవారం మృతిని తండ్రి కరంటోతు చంద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పటించినట్లు ఎస్ఐ తెలిపారు.

## పాఠశాలల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల స్థాయిలోని అన్ని ప్రాథమిక ప్రాథమి కొన్నత ఉన్నత పాఠశాలల స్కావెంజర్లకు మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాలతి మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో పరిసరాలను, తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలకు నీళ్లు పట్టడం, పరిశుభ్రత మొదలైన విషయాలను వివరించారు. స్థానిక తుర్కపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్ ఎం పాఠశాలల వంట కార్మికులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సమావేశంలో దత్తాయిపల్లి కాంప్లెక్స్ పరిధిలో ఉన్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులు, ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. హాజరైనా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు పోషకాలతో నిండిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆర్పీగా కె శ్రీశైలం ప్రహరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ శ్రీనివాస్, శ్రీమతి సిహెచ్ స్వరూపారాణి, పి.మంజుషారాణి ఎమ్మార్సీ సిబ్బంది శ్రీనివాస్, నవిత, వీరస్వామి, చందర్, భాస్కర్, జహంగీర్, పి.భాస్కర్ మరియు ఏ.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఒకరోజు శిక్షణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పాఠశాలలు పునః ప్రారంభమవుతున్నందున మండల పరిధిలోని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు, శానిటేషన్ సిబ్బందికి మంగళవారం పట్టణంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో లావూరి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పోషక పదార్థాలతో రుచిగా శుచిగా తయారు చేసి పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు భోజనాన్ని అందించాలన్నారు. బియ్యం, పప్పు దినుసులు తాజాగా నాణ్యతతో ఉండేలా చూడాలన్నారు. శానిటేషన్ సిబ్బంది పాఠశాల పరిసరాలతోపాటు మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాల ఆవరణలో మొక్కలను నాటాలన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్యానాయక్, కరుణాకర్‌రెడ్డి, ధర్మానాయక్, సిద్ధికి, ఆర్పీ వేణుధర్, సీఆర్పీలు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం



**ప్రజాపక్షం/డిండి;** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమంలో రైతుల భూ సమస్యలు పరిష్కారం చేసేందుకు వీలుందని రైతులు ఈసదస్సులను ఉపయోగించుకోవాలని డిండి తహశీల్దార్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం డిండి మండలంలో కామదేను గౌరారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి కార్యక్రమం ప్రభుత్వం రూపొందించడం జరిగింది అని ఇప్పటి వరకు మండలంలో తొమ్మిది గ్రామాల్లో సదస్సులు పూర్తయ్యాయని మండలంలో రెండు టీంలుగా సదస్సులు జరుగుతున్నాయని తహశీల్దార్ టీం, డిపివో టీం రెండు టీంలుగా సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూ భారతిలో సోమవారం వరకు 616 దరఖాస్తులు రావడం జరిగిందని ఇప్పటివరకు 415 దరఖాస్తులను ఆన్‌లైన్ చేశామని 201 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. మండలంలో ఈనెల 03 తేది నుండి 20 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు జరగనున్నాయని డిండి మండలంలో 16వ తేది వరకు సదస్సులు ఆయా రెవెన్యూ విలేజ్‌లలో జరుగుతాయని రైతులందరూ ఉపయోగించుకోవాలని తహశీల్దార్ తెలిపారు.

## శీలం ప్రచురణలు వెబ్‌సైట్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రోజురోజుకు కొత్త పోకడలు పోతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలను కవులు రచయితలు అందుకోవాలని పదనుగుణంగా తమ సాహిత్యాన్ని విస్తృతంగా ప్రపంచవ్యాప్తం చేయాలని ప్రముఖ రచయిత తెలుగు భాష చైతన్య సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నోజు జయప్రకాష్ అభిప్రాయపడ్డారు. మంగళవారం నల్లగొండలో ప్రముఖ రచయిత శీలం భద్రయ్య సాహిత్య వెబ్సైట్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ శీలం భద్రయ్య రాసిన లొట్టపీసు పూలు గంగెద్దు కథలు, ముస్తాదు కవితా సంకలనం ఖూనీ నాటకం మొదలైన గ్రంథాలు ఈ వెబ్సైట్ ద్వారా ప్రపంచ ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి సంబంధిత రచనలే సాహిత్యంలో నిలుస్తాయి అన్నారు. మరొక అతిథి ప్రముఖ అష్టావధాని అవుసుల భాను ప్రకాష్ శీలం భద్రయ్య ముస్తాదు కవిత్వం పుస్తకాన్ని ఆన్లైన్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా అవధాని మాట్లాడుతూ బహుజన స్పృహతో రాసిన ముస్తాదు కవిత్వం గౌడుల జీవితాన్నే కాకుండా వృత్తి అస్తిత్వ వాదాన్ని ముందు తరాలకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ కనకటి రామకృష్ణ, కొప్పుల యాదయ్య, పొడిచేటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన ఏజెన్సీ, పాఠశాల స్కావెంజర్‌లకు ఒకరోజు శిక్షణ

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, వంట ఏజెన్సీలకు, స్కావెంజర్స్ కు ఒక రోజు శిక్షణ కార్యక్రమమును మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆత్మకూరు (యం) నందు మండల విద్యాధికారు కె.మహాదేవ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీ విషయం లోను వర్షాకాలం లో పాటించ వలసిన నియమాల గురించి వంట ఏజెన్సీ వారికి తగు సూచనలు చేశారు. స్కావెంజర్స్ పాఠశాలలో పరిసరాల శుభ్రత మొక్కల పెంపకం, వారి బాధ్యతల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో కురెళ్ళ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యం. దామోదర్,,రిసోర్స్ పర్సన్ పి.రమేష్, అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వంట ఏజెన్సీ, స్కావెంజర్లు పాల్గొన్నారు.

## పెంచిన బస్ చార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్ చార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బస్‌పాస్‌ల చార్జీలను 20శాతం పెంచడం దారుణమన్నారు. పది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడూ విద్యార్థులపై భారం మోపలేదన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం చార్జీలను పెంచి విద్యార్థులపై తీవ్ర భారం మోపిందన్నారు. ఇప్పటికే గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మళ్లీ 20 శాతం చార్జీలు పెంచితే బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులపై భారం పడుతుందన్నారు. సగటున నెలకు రూ.250 నుంచి రూ.350 వరకు సామాన్య ప్రజలపై, విద్యార్థులపై భారం పడుతుందని అన్నారు. ఒక వైపు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ మరోవైపు చార్జీలు పెంచుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో బస్సు భవన్‌ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## క్యాంప్ గ్రౌండ్‌లో గోడ కట్టాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో గోడ కట్టాలని క్రీడాకారులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ మీటింగ్ దృష్ట్యా గోడను కూలగొట్టి స్టేజి పైకి ఎక్కి ఎన్నికల ప్రచారం చేశారని, ఆ తరువాత రెండు సంవత్సరాలైనా ఇప్పటి వరకు గోడ నిర్మించలేదన్నారు. దీంతో క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. క్రికెట్ బాల్ గ్రౌండ్‌లో నుంచి వాహనదారులకు తగులుతుండడంతో ఇబ్బంది కలుగుతుందని , గ్రౌండ్‌లో మూత్రశాలలు లేవని, కనీస వసతులు లేవని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రౌండ్‌కు గోడ నిర్మించి, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కోకన్వీనర్ చేగొండి మురళీయాదవ్, దాసరాజు జయరాజు, శ్రీనివాస్, ఆతిఫ్, ఉదయ్, సర్దార్‌సింగ్, సుందర్‌సింగ్, దుర్గాసింగ్, నజీర్, ఇర్ఫాన్, జాని తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల భవిష్యత్‌కు పునాది అంగన్‌వాడీ

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** పిల్లల భవిష్యత్‌కు పునాది అంగన్‌వాడీ అని ఎంపీడీవో శేషుకుమార్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెంలో అమ్మ ఒడి అంగన్‌వాడీ బాట కార్యక్రమంపై పిల్లల తల్లులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను భవిష్యత్ కోసం తప్పని సరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. మూడు సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందించే పౌష్టిక హారం పిల్లలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో శ్రీజ, ఉపాధ్యాయులు వెంకటమల్లు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, అంగన్‌వాడీ టీచర్ శారధ, ఆయాలు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జెఆర్ డ్రాయింగ్ అకాడమీ వారి ఆధ్వర్యంలో గత నెల లో ప్రారంభమైన డ్రాయింగ్ శిక్షణ కార్యక్రమం నేటితో విజయవంతంగా ముగిసిందని అకాడమీ డైరెక్టర్ కారింగ్ జానయ్య గౌడ్ తెలిపారు.ఈ 45 రోజుల శిక్షణ కాలంలో విద్యార్థులకు పెయింటింగ్, చిత్రలేఖనం, పర్సనాలిటీ డెవలప్మెంట్ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని వీటి ద్వారా పిల్లల్లో మానసిక స్థైర్యం పెరుగుతుందని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ సెలవు దినాలలో పిల్లలు తమ సమయాన్ని వృధా చేసుకోకుండా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవడం జరిగిందని సంస్థ వారు చాలా అద్భుతంగా తమ పిల్లలను తీర్చిదిద్దారని కొనియాడారు.

## భూసమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/ నార్కట్‌పల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన భూభారతి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించడానికి గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగపరుచుకొని తమ సమస్యలను పరిష్కారించుకోవాలని నార్కట్‌పల్లి తహాశీల్దార్ వెంకటేశ్వర రావు కోరారు. మంగళవారం రెవెన్యూ సదస్సులో భాగాంగా మండలంలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామంలో సదస్సును ఏర్పాటు చేశారు . ఈ సదస్సులో 108 ధరఖాస్తులు వచ్చినట్టు తహాశీల్దార్ వెంకటేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్ఐ తరుణ్ కుమార్, సర్వేయర్ బి శ్రీనివాస్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి



**ప్రజాపక్షం/చివ్వెంల:** పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించడంతో పాటు రాష్ట్ర మంత్రివర్గంలో వికలాంగులకు అవకాశం కల్పించి అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను నేరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గుంపుల గ్రామంలో నిర్వ హించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వికలాంగులను కేవలం రాజకీయ నాయకుల ఓటు బ్యాంకు కోసం వాడుకుంటున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అదే నెల నుండి వికలాంగులకు ఆరువేల రూపాయల ఫించన్ పెంచుతామని అన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు కొల్లూరి ఈదయ్యబాబు, ఉప్పునూతల నర్సయ్య, మున్న మధుయాదవ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సామేల్‌పై బిఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని అసత్య ఆరోపణలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత మందుల సామేల్ పై అసత్య ఆరోపణలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ డిమాండ్ చేశారు.మండలంలో విలేకరుల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ నేడు తుంగతుర్తి నియోజకవర్గ దళితుల ఆశాస్వప్నం నాటి అసెంబ్లీ ఎన్నికలో తన జేబులో స్వంతంగా 50వేల రూపాయలు లేకున్నా నియోజకవర్గంలోనే 50వేల ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించిన దళిత వర్గానికి చెందిన మందుల సామేల్ పై కొంత మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు పనిగట్టుకొని అసత్య ఆరోపణలు చేయడం సరికాదని గెలిచిన దగ్గర నుండి వారు నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉంటూ అన్ని గ్రామాలను సస్యశ్యామలం చేస్తూ రాష్ట్రంలోనే వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని మొదటి అంచులో ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్న దళిత ఎమ్మెల్యే గారిపై ఓర్వలేక నోటి దురుసుతో ఎంత వస్తే అంత వెకిలి చిల్లర చేష్టలతో మా ఎమ్మెల్యే ని నిరారోప వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తూ అందులో ఎంతటి వారున్నా చట్ట పరమైన చర్యలు తీసుకొని వారికి తగిన మూల్యం చెల్లించాల్సిన అవసరం పోలీస్ మిత్రులకు ఉందని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూని వెంకటయ్య,మండల ప్రధాన కార్యదర్శి తిరుపారి మల్లయ్య,మాజీ వైస్ యంపీపి భూపతి అంజయ్య, నాయకులు నరేష్, బొల్లికొండ గణేష్,రామగిరి, లింగోటం,మనిమద్దె, మొగుల్ల శ్రీను, సత్తయ్య,గోల్ల రామచంద్రు,ఐతగోని సైదులు, మండల నాయకులు అంజయ్య పాల్గొన్నారు.

## సన్న బియ్యం సరఫరాలో వెసులుబాటు..

### ఒకే పోర్టల్ ద్వారా వేలిముద్రలు నమోదు



**ప్రజాపక్షం/నందికొండ:** కొన్ని రోజులు గా సన్న బియ్యం పంపిణీలో సంకేతిక సమస్యలతో బయోమెట్రిక్ మిషన్లు మొరాయిస్తూ ఉండటం అందుకు రేషన్ కార్డు దారులు ఇబ్బంది పడటం జరిగింది. ఈ విషయాన్ని కొద్ది రోజుల క్రితం ప్రజాపక్షం దినపత్రికలో వార్తను ప్రచురించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు ఇస్తున్న సన్న బియ్యానికి మంచి స్పందన లభించి డిమాండ్ ఏర్పడంతో ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారుల సౌకర్యార్థం రేషన్ దుకాణాల్లో కార్డు దారులకు జూన్ 1 నుంచి ఒకేసారి మూడు నెలల సన్న బియ్యాన్ని పంపిణీ చేయటం తెలిసిందే. అయితే రాష్ట్ర ప్రభుత్వం 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం 1 కిలో చొప్పున బియ్యాన్ని పంపిణీ చేస్తూ ఉండటంతో బయోమెట్రిక్ మిషన్ పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కలిపి మూడు నెలలకు ఆరుసార్లు వేలిముద్ర వేయాల్సి వచ్చేది అలా వేసే సమయంలో మిషను మోరాయించడం దానికి తోడు ఒక వ్యక్తికి 30 నిమిషాల సమయం తీసుకోవడంతో అటు సమయం తో పాటు వినియోగదారులు చౌకధర దుకాణ యజమానులు కూడా అనేక ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వేలిముద్రల విషయంలో కొంత వెసులుబాటు కల్పిస్తూ రెండు పోర్టల్స్ ద్వారా నమోదు చేయాల్సిన వినియోగ దారుల కుటుంబ సమాచారాన్ని ఇప్పుడు ఒకే పోర్టల్ ద్వారా నమోదు చేసేవిధంగా రూపొందించడంతో వేలిముద్రలు ఇప్పుడు మూడు సార్లు వేస్తే సరిపోతుంది. దీనితో సమయం ఆదాతో పాటు మిషన్ పైన భారం తగ్గి పని వేగవంతంగా జరుగుతుందని వినియోగదారులు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు.




## అమ్మమాట -అంగన్‌వాడీ బాట

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని ఈదులగూడెం అంగన్‌వాడి కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో రేఖల మమత, మాజీ కౌన్సిలర్, జిల్లా కిసాన్ సెల అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డిలు మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అంగన్‌వాడి కేంద్రంలో ప్రైవేట్‌కు ధీటుగా ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ మెటీరియల్స్ సప్లయ్ చేయడం జరిగిందని, అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్య, పౌష్టికాహారం అందించడం జరుగుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లాలునాయక్, అంగన్‌వాడి టీచర్లు బొందు పార్వతి, రామానుజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య, మధ్యాహ్న భోజన కార్మికుల ఒక రోజు శిక్షణ



**ప్రజాపక్షం/గుండాల;** ఈనెల 12వ తేది నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలలో మంగళవారం ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడంలో తమ వంతుగా సహకారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి అగ్గిరాములు, సిఆర్పి లింగయ్య, ఆర్పి అమరేందర్, ఉపాధ్యాయులు రాజు, వీరేశం, శౌరి, లింగయ్య, గిరి, స్వప్న, లత, బ్లేస్సీ, ప్రియాంక, శ్రీధర్, మధ్యాహ్న భోజన కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు బనాయిస్తున్న ఎస్ఐ

**ప్రజాపక్షం/నాంపల్లి:** అన్యాయం జరుగుతున్న రైతుల పక్షాన ప్రశ్నించేందుకు పోలీస్ స్టేషన్ కి వెళ్తే నాంపల్లి ఎస్ఐ అక్రమ కేసులు బనయిస్తున్నారని మాదే జెడ్పిటిసి తెలుగోటి వెంకటేశ్వర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా నాంపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శోభన్ బాబు అన్ని భూముల సెటిల్మెంట్లే చేస్తూ అమాయకులైన రైతులను అన్యాయం చేస్తున్నారన్న ఆరోపణలతో రైతుల కోరిక మేరకు ఎస్ఐకి వివరించేందుకు పోలీస్ స్టేషన్కు వెళ్లగా తనపై దురుసుగా ప్రవర్తించే అక్రమంగా కేసు బనాయించాలని అన్నారు. ఇలా ఎన్ని కేసులు బనాయించిన అన్యాయం జరుగుతున్న రైతుల వైపు నిలబడతానని కేసులే కాదు జైలుకు పంపిన కూడా ప్రశ్నించడం ఆపనని అన్నారు. తనపై దురుసుగా ప్రవర్తించిన ఎస్సై శోభన్ బాబుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానని అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇవిఎం, వేర్‌హౌస్‌ను పరిశీలన




**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లా కలెక్టరేట్‌లో గల ఇవిఎం, వేర్ హౌస్‌ను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం వేర్ హౌస్ సీల్‌ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్‌లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సి ఈ ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జల కుమారి, డి.టి.సురేష్ బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వీధి వ్యాపారుల సమావేశం



**ప్రజాపక్షం/దేవరకొండ;** మంగళవారం మునిసిపల్ కమిషనర్ సుదర్శన్ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయంలో వీధి వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వీధి వ్యాపారులతో కామన్ ఇంట్రెస్టెడ్ గ్రూప్స్ సంఘాల ఏర్పాటు చేయడానికై సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మునిసిపల్ సిబ్బంది సక్రునాయక్, మెప్మా సిబ్బంది జగమంతు, ఆర్‌పిలు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

# మా భూములకు హద్దులు ఏర్పాటు చేయండి

ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : మండల పరిధిలోని భీమవరం గ్రామ రెవెన్యూ పరిధిలో గల 193 సర్వే నెంబర్‌లో ఉన్న తమ భూములకు సరిహద్దులు ఏర్పాటు చేయాలని కాచవరం రైతు సదస్సులో రైతులు మంగళవారం తహశీల్దార్ ఉషాశారదకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమవరం గ్రామానికి చెందిన శీలం వెంకటేశ్వరరెడ్డి, శీలం భూషన్‌రెడ్డి అనే ఇద్దరు మా భూముల గట్టు రాళ్లు పికి వేసి తమ భూములకు ఫెన్సింగ్ రాళ్ల ఏర్పాటు చేశారని, ఈ విషయంపై విచారణ చేపట్టి సర్వే చేయించి ఫెన్సింగ్ రాళ్లను తొలగించి మా భూములకు హద్దులు ఏర్పాటు చేసి మాకు న్యాయం చేయాలని బాధిత రైతులు తల్లపురెడ్డి సీతారామిరెడ్డి, తలపురెడ్డి వెంకటరెడ్డి, సామినేని శ్రీనివాసరావు, తలపురెడ్డి ప్రసన్న రెడ్డి, శీలం వెంకటజ్యోతి తదితరులు కోరారు. కొందరు రైతులు గట్టు రాళ్లు పికి మా భూములను దౌర్జన్యంగా కలుపుకున్నారని, ఈ విషయమై మండల ప్రజావాణిలో దరఖాస్తులు ఇచ్చినా అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ విషయంపై విచారణ చేపట్టిన ఫెన్సింగ్ రాళ్లను తొలగించి మాభూములకు సరిహద్దులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా ఈడ్పుగంటి సుబ్బారావు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌: తెలంగాణ ప్రదేశ్ కమిటి ప్రధాన కార్యదర్శిగా హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డకు చెందిన ఈడ్పుగంటి సుబ్బారావును నియామకమయ్యారు. ఉత్తమ్ అనుచరుడిగా నియోజకవర్గంలో చిరపరిచితుడైన ఈయన తండ్రి మాజీ సర్పంచ్ ఈడ్పుగంటి లక్ష్మీనారాయణ వారసుడిగా రాజకీయ అరంగ్రేటం చేశారు. బూరుగడ్డ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా రెండుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ గా పనిచేశారు. ఈయన హయాంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని సంఘాల్లో తనదైన ముద్ర వేశారు. నిబద్ధతకు పట్టం హుజూర్‌నగర్ నియోజకవర్గంగా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కూడా ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన ఎంతగానో కృషి చేశారు. గత ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎలక్షన్ ఇన్‌చార్జీగా పనిచేశారు. తనను టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్‌లో శ్రమించిన ప్రతి కార్యకర్తకు సరైన న్యాయం జరుగుతుందనేది తన విషయంలో రుజువయ్యిందన్నారు. ఈ పదవికి తగిన న్యాయం చేస్తానని,కాంగ్రెస్‌ను మరింతగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన నియామకం పట్ల ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, అరుణ్‌కుమార్ ధేశ్‌ముఖ్, నిజామొద్దీన్,దొంగరి వెంకటేశ్వర్లు,దొంగరి సత్యనారాయణ,చక్కెర వీరారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

# లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు చట్టాలు



ప్రజాపక్షం/మానవపాడుః జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం చెన్నిపాడు గ్రామంలో గ్రామ పంచాయితీ మహిళ శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల సీడీపీవో సుజాత జిల్లా బాలల సంరక్షణ లీగల్ అధికారి ఎత్తం శివ, హాజరై చిన్న వయసు నుంచి లక్ష్యం పెట్టుకుని చదవాలని సూచించారు. ప్రతి ఆడపిల్లలపై పురుషులు సోదరబావంతో ఉండాలని తెలిపారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 గురించి తెలియజేస్తూ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించారని, ఈ చట్టంలో బాల బాలికలకు సమానమైన రక్షణ లభిస్తుంది. ఇటీవల కాలంలో ప్రతి చోట ఎదురవుతున్న సమస్య లైంగిక వేధింపులు, కుటుంబ సభ్యులు ఇతర వ్యక్తుల చేతుల్లో బాలలు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. కాబట్టి ఎవరైనా ముట్టుకున్నప్పుడు ఏది సురక్షితం ఏది అసురక్షితం అనే విషయం తెలుసుకోవాలి. బాలలు ఎవరి నుంచైనా ఇలాంటి వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 1098 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని వారి పై చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా చిన్న వయసులోనే పెళ్లిలు చేయడం చట్ట రీత్యా వివాహం చేస్తున్నట్లు తెలిస్తే గ్రామంలో ఉండే బాలల పరిరక్షణ కమిటీకి లేదా 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సామాజిక మద్యమం వల్ల పిల్లలు చెడు అలవాట్లకు లోనై అవకాశం ఉంది. కాబట్టి బాలల అందరూ కూడా కేవలం మంచి విషయాల కోసం మాత్రమే ఫోన్స్ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రెటరీ సుధారాణి, అంగన్వాడీ టీచర్ మాధవి, సుమలత, స్కూల్ హెచ్ఎం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాయం లేని సమాజ నిర్మాణం కోసం పాటు పడాలి



ప్రజాపక్షం/ఉండవెల్లిః ప్రతి ఒక్కరూ అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని ఎస్సీ, ఎస్టీ, కులాల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో దళిత వర్గాలకు అధికారులకు కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గద్వాల జిల్లాలో షెడ్యూల్డు కులాలు షెడ్యూల్డు తెగలుకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. పోలీసు రెవెన్యూ ఇతర శాఖల అధికారులు దళితులకు రావలసినది దక్కకుండా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దళితులను బడాబాబులు భూస్వాములు పెత్తందారులు అనుగదొక్కేందుకు కుట్రలు పన్నుతున్నారని సరైన పద్ధతిలో కేసులు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించకుండా స్థానిక నాయకుడు చెప్పిన వారికే వత్తాసు పలుకుతున్నారని విమర్శలు ఉన్నాయని వారు అన్నారు. జిల్లాలోని గట్టు మండలంలో రాళ్లపాలెం గ్రామంలో నేటికి వివాక్షత కొనసాగుతున్నట్లు దళిత వర్గాలు ఆరోపణలు చేస్తున్నారని తక్షణమే జిల్లా కలెక్టర్ ఎస్పీ కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు ఎస్సీ, ఎస్టీ వర్గాల సబ్ ప్లాన్ నిధులు ఆ వర్గాల కాలనీలకు ఖర్చు చేయాలని అదికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరులో రాజీవ్ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్టీ, వర్గాలకు రిజర్వేషన్ అమలు చేయాలని ఉన్నతాధికారులకు తెలిపారు. కులంతార వివాహాలు చేసుకున్న బాధిత కుటుఆంబాలకు ప్రభుత్వ సహాయం అందేటట్లు చూడాలని తెలిపారు. జిల్లాలోని 97 లబ్దిదారులకు 40 మంది లబ్దిదారులకే ప్రభుత్వ సాయం చెందినట్లు జిల్లా కార్యనిర్వహణాధికారి రమేష్ తెలిపారు.

# అంగన్‌వాడీలో పౌష్టిక ఆహారం లభ్యం...

ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌ః అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు పౌష్టిక ఆహారం లభ్యమౌతుందని సీడీపీఓ వెంకటలక్ష్మీ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందజేసే పౌష్టిక ఆహారం విలువలను తెలియజేస్తూ అంగన్‌వాడీ సీడీపీఓ వెంకటలక్ష్మి ,సూపర్‌వైజర్ సోమమ్మ ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని పురవీధులలో ర్యాలీగా తిరుగుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. పిల్లలకు,గర్భిణీస్త్రీలకు,బాలింతలకు ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారం గురించి కరపత్రాలపై ముద్రించి అవగాహన కల్పించారు. పౌష్టిక ఆహారం వలన జరిగే లాభాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ గోపి,అంగన్‌వాడీ టీచర్లు నాగమణి,రజని,గోవర్ధిని,రేణుక,అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.





# భూభారతి రెవిన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/మోతె: భూ భారతిలో రైతులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో వేణుమాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మామిళ్లగూడెంతో పాటు రాఘవపురం గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రెవిన్యూ సదస్సులో రైతులు తమ భూమికి సంబంధించిన అన్ని ఆధారాలను జతచేసి సమస్యలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తదుపరి అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. రెవిన్యూ సదస్సులో మామిళ్లగూడెం 117 దరఖాస్తులు, రాఘవపురంలో 94 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకన్న, సీనియర్ అసిస్టెంట్ సుజిత్, ఆర్ఐ కరుణాకర్‌రెడ్డి, సర్వేయర్ ఖాజా, జూనియర్ అసిస్టెంట్ నాగయ్య, ఉపేంద్ర, సుధాకర్, వంశీ పాల్గొన్నారు.

# అర్హతకు మించి ఆర్‌ఎంపిలు వైద్యం చేయొద్దు



ప్రజాపక్షం/దేవరకొండ; అర్హతకు మించి ఆర్‌ఎంపిలు వైద్యం చేయొద్దని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రాజు అన్నారు. మంగళవారం మండలంలో ఉన్న ఆర్‌ఎంపి డాక్టర్స్ సమావేశంలో ఎలాంటి ట్రిట్మెంట్ చేయాలని, ఎలా పేషెంట్ చేయాలో అవసరమైన ప్రథమ చికిత్స చేసి గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో మన అర్హతకు మించి వైద్యం చేయరాదని మండలంలోని ఆర్‌ఎంపి డాక్టర్లకు ఒక సూచన చేశారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం దేవరకొండ మండల ఆర్‌ఎంపిలు మలిపెద్ది లక్ష్మీనారాయణ, రిజ్వాన్, వెంకటేశ్వర్లు, బిక్షపతి, రాజేశ్వర్‌రావు, రూప్‌సింగ్, రత్నరావు, సయ్యద్, అక్బర్ బాబా తదితరులు పాల్గొన్నారు. .

# మానవ హక్కులకు జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి బాలగోపాల్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మానవ హక్కులను పరిరక్షించడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1998 అక్టోబర్ 11న మానవ హక్కుల వేదికను స్థాపించి మానవ హక్కులకై జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి బాలగోపాల్ అని మావన హక్కుల వేదిక నాయకులు సుబ్బారావు అన్నారు. మంగళవారం స్థానిక సత్యావతి స్మారక గ్రంధాలయంలో ఆయన మాట్లాడుతూ బాలగోపాల్ ఉపాధ్యాయుడిగా కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా, న్యాయవాదిగా తన వృత్తిని కొనసాగిస్తూ మానవుల హక్కులకై భంగం వాటిల్లుతున్న క్రమంలో తన ఉపాద్యాయ వృత్తిని విడనాడి మానవ హక్కులను పరిరక్షించుకోవడానికి పోరాడి బాధితులకు అండగా నిలబడ్డారన్నారు. కార్యక్రమంలో కిరణ్మయి, సరోజ, అంబటి నాగయ్య, గణేష్, భిక్షమయ్య, జ్వాలా వెంకటేశ్వర్లు, బీసం రామయ్య, శర్మ, హాఫీజ్, హరికృష్ణ, కందుకూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణ

**-భట్టివిక్రమార్క బాటలో నడిచిన నూతి సత్యనారాయణ**
**-ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి..**
**- నియామకం పట్ల హర్షం**



**ప్రజాపక్షం/వైరా:** వైరాకి చెందిన సీనియర్ కాంగ్రేస్ నాయకుడు నూతి సత్యనారాయణ కాంగ్రేస్ పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా వైరాలోని పలువురు కాంగ్రేస్ నేతలు నూతి సత్యనారాయణ నివాసానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగానూతి సత్యనారాయణ పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడం పట్ల ప్రజాపక్షంతో తన అనుభవాలను పంచుకున్నారు. నూతి సత్యనారాయణ 1984 సంవత్సరంలో బికామ్ పూర్తి చేశాడు. సత్యనారాయణ కుటుంబం పూర్తిగా కాంగ్రేస్ పార్టీ నేపద్యం కలిగిన కుటుంబం, సత్యనారాయణకు అసిస్టెంట్ అకౌంటెంట్‌గా తమిళనాడులో ఉద్యోగం వచ్చినప్పటికి ఆ ఉద్యోగాన్ని వదిలేసి పూర్తిగా రాజకీయాల్లో వారికంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని ఇప్పటి జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నూతి సత్యనారాయణ మల్లు భట్టివిక్రమార్కతో కలిసి రాజకీయాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. అదే సమయంలో సీనియర్ కాంగ్రేస్ నాయకుడు మేకా సైదులు యాక్సిడెంట్‌తో చనిపోయారు. ఆయన పేరు మీద మిత్రమండలి అని దానిని ఏర్పాటు చేసి దాంతో కార్యక్రమాలను ప్రారంభించారు. 1986లో సొసైటీ ఎలక్షన్స్ జరుగుతున్న నేపద్యంలో ప్రత్యేక ప్యానల్‌ను ఎన్నికల బరిలో నిలిపారు. కొద్దిరోజుల తర్వాత ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అప్పట్లో పిసిసి మెంబర్ అయ్యారు. అప్పటి నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో నూతి సత్యనారాయణ కాంగ్రేస్ పార్టీలో నేతగా ఉన్నారు. కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షుడిగా స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సమయంలో బాధ్యతలు నిర్వహించారు. పిసిసి అధ్యక్షుడిగా ఉత్తంకుమార్‌రెడ్డి ఉన్న సమయంలో స్టేట్ బిసి సెల్ సెక్రటరీగా నిర్వహించారు. రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. మరల ఇప్పుడు పిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణ నియమితులయ్యారు.

**భట్టిక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు...**



పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నూతి సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పిసిసి కార్యదర్శి ముఖేష్‌గౌడ్‌తో పాటు పలువురికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భట్టివిక్రమార్క సారధ్యంలో కాంగ్రేస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ పార్టీని ముందుకు నడిపించేందుకు కృషి చేస్తానని నూతి సత్యనారాయణ తెలిపారు.

# టిపిసిసి జనరల్ సెక్రటరీగా కట్ల రంగారావు

**-విధేయతకు పట్టం కట్టిన పార్టీ**
**-రేణుకాచౌదరికి అత్యంత సన్నిహితుడు కట్ల**
**-పలువురు అభినందనలు**



**ప్రజాపక్షం/వైరా:** వైరాకు చెందిన సీనియర్ కాంగ్రేస్ నాయకుడు పార్టీనే నమ్ముకున్న నేతగా పేరు తెచ్చుకున్న కట్ల రంగారావు పిసిసి జనరల్ సెక్రటరీగా కాంగ్రేస్ పార్టీ ప్రకటించింది. కట్ల రంగారావు నియామకం పట్ల పలువురు మంగళవారం ఉదయం ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచారు. ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకాచౌదరికి అత్యంత సన్నిహితులుగా ఉన్న కట్ల రంగారావు కాంగ్రేస్ పార్టీలో చిన్నతనం నుంచే పార్టీని నమ్ముకొని తన పార్టీయే తనకు దైవంగా భావించాడు. పొంగులేటి సుధాకర్‌రెడ్డితో కాంగ్రేస్‌ప ఆర్టీలో ఉన్న కట్ల రంగారావు పొంగులేటి సుధాకర్‌రెడ్డి కాంగ్రేస్ పార్టీని వీడిన కట్ల రంగారావు పార్టీని వీడకుండా మా రక్తం కాంగ్రేస్ రక్తం మా ప్రాణం కాంగ్రేస్‌లోనే పోవాలని కాంగ్రేస్ పార్టీలోనే ఉండి 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో కాంగ్రేస్ పార్టీ తరపున ఎన్నో పోరాటాలు చేశారు.అ లాంటి కట్ల రంగారావును గుర్తించిన కాంగ్రేస్ పార్టీ పెద్ద పీఠ వేయడంతో వైరాలో ఆయన అనుచరులు టపాసులు పేల్చి సంబరాలు చేశారు. బిఏ పూర్తి చేసిన కట్ల రంగారావు వైరా మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడిగా, స్టేట్ యూత్ కాంగ్రేస్ కమిటీ చైర్మన్, జిల్లా టెలికాం అడ్వైజరీ మెంబర్, వైరా మండల వైస్ ఎంపిపిగా, జిల్లా కాంగ్రేస్ సెక్రటరీగా, నేషనల్ జూట్ బోర్డ్ మెంబర్, ఖమ్మం లోక్‌సభ టాస్క్‌ఫోర్స్ మెంబర్, ముషీరాబాద్ కోఆర్డినేటర్‌గా, టిపిసిసి సెక్రటరీగా కట్ల రంగారావు బాధ్యతలు నిర్వహించారు.



**జనరల్ సెక్రటరీ నియమించడం పట్ల కృతజ్ఞతలు...**

కట్ల రంగారావును పిసిసి జనరల్ సెక్రటరీగా నియమించడం పట్ల రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకాచౌదరికి రంగారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన రేణుకాచౌదరితో పాటు రాంష్ట్ర కాంగ్రేస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పిసిసి కార్యదర్శి ముఖేష్‌గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రేస్ పెద్దలకు కట్ల రంగారావు కృతజ్ఞతలు తెలిపారు.

# వైరా మున్సిపాలిటీలో డ్రైనేజీలపై ప్రత్యేక ఫోకస్

**-డ్రైనేజీలో షిల్ట్ తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది**
**-డ్రైనేజీలను పూడ్చకండి : కమిషనర్ చింతా వేణు**






**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో డ్రైనేజీలపై ప్రత్యేక దృష్టి సారించిన మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు తన సిబ్బందితో కలిసి మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్డు వెంబడి ఉన్న డ్రైనేజీలపై ప్రత్యేకంగా క్లీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపాల్ అధికారులతో డ్రైనేఈజల వద్దకు వెళ్లి సిబ్బందికి సూచన చేస్తూ కమీషనర్ చింతా వేణు డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నారు. శాంతినగర్ వద్ద ఎన్నో సంవత్సరాల నుండి పేరుకుపోయిన డ్రైనేజీను ప్రత్యేకంగా జేసిబి సాయంతో షిల్ట్ తీసి శుభ్రపరిచే విధంగా పనులు చేపట్టారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో డ్రైన్‌లు శుభ్రం చేసేందుకు ప్రతిరోజు సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా చింతా వేణు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆదేశాలతో డ్రైనేజీల సిల్ట్ తీసివేతపై ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. డ్రైనేజీ నీరు ఎక్కడ ఆగిపోయే విధంగా మట్టి పోయవద్దని ప్రజలు దీనికి సహకరించాలని అన్నారు. డ్రైనేజీలు ఎక్కడ ఆగకుండా నీరు వెళితే ఎలాంటి ఇబ్బంది ఉండదని దుర్వాసన రావని ప్రజలు గమనించాలన్నారు. ఇంటి ముందల డ్రైనేజీలను పూర్తిగా కొంతమంది మూసివేస్తున్నారని అలా మూసివేయవద్దని అలా ముగిసే వేయడం వలన నీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తున్నాయని సూచించారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీ వ్యవస్థ గురించి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, అదనపు కలెక్టర్ శ్రీజ వివరాలు తెలుసుకుంటున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ ఏఈ శ్రీమన్యాతో పాటు పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో బడులు ప్రారంభించాలి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఈనెల 12న పునః ప్రారంభం కానున్న పాఠశాలలను పండగ వాతావరణంలో ప్రారంభించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని బందులను సర్వాంగ సుంధరంగా తీర్చిదిద్దాలన్నారు. మామిడి తోటరణాలతో అలకరించి పండుగ వాతావరణంలో విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, ఏక రూపు దుస్తులు పాఠశాలలకు చేరే విధంగా చూసుకోవాలని అన్నారు. ఇంటింటికీ తిరిగి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రభుత్వ బడుల్లో చేరేవిధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను, ఉచితాలపై అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను బట్టి ప్రతీ పాఠశాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఇఓ వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా చేయాలని, తరగతి గదులను అందందా తీర్చిదిద్దాలన్నారు. బడులు తెరిచే రోజు పిల్లల తల్లిదండ్రులు, విశ్రాంత ఉద్యోగులను ఆహ్వానించి సమావేశం నిర్వహించాలన్నారు. అంగన్వాడీ టీచర్ల సహకారంతో గ్రామాల్లో ఐదు సం. నిండిన ప్రతీ పిల్లవాడిని కచ్చింతగా ప్రభుత్వం పాఠశాలలో చేర్చే విధంగా కృషి చేయాలన్నారు. పాఠాశాలల ఆవరణలో ఔషద మొక్కలన విరివిగా పెంచాలని, బడిబాట కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్‌డిఓ నీలేష్, జిల్లా విద్యా కో ఆర్టినేటర్‌లు సైదులు, సతీష్, డిపిఎం రంగారావు, నాగజ్యోతి, ఎంపిడిఓ, ఎంఇఓలు ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పట్టణ అధ్యక్ష పదవి ఆర్యవైశ్యులకు కేటాయించాలి



**ప్రజాపక్షం/వైరా:** వైరా పట్టణ కాంగ్రేస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆర్యవైశ్యులకే కేటాయించాలని కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌కు కల్వ సుజాత అభిమాన సంఘం రాష్ట్ర నాయకులు గ్రంధి ప్రవీణ్‌కుమార్, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి రాఘువరావు ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. వైరా పట్టణంలో గతంలో అధ్యక్ష పదవిని కాంగ్రేస్ పార్టీ ఆర్యవైశ్యులకే కేటాయించిందని ఆనవాయితీని కూడా కొనసాగించాలని మెజార్టీ కమ్యూనిటీ వర్గమైన మాకు అధ్యక్ష పదవి ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొనానాను. ఈ జిల్లా అధ్యక్షులు కాంగ్రేస్ పట్టణ అధ్యక్ష పదవిని ఆర్యవైశ్యులకే కేటాయించే విధంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సీనియర్ కాంగ్రేస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శ్రీనివాసరావు, అనుమోలు భాస్కర్‌రావు, రాయల నాగేశ్వరరావు, తాటికొండ రాము, జి.రవికుమార్, మైలవరపు శ్రీనివాసరావు, కొణతం రాజా, కొణతం శ్రీనివాస్, బండారి కృష్ణారావు,, తాటిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడి మృతి



**ప్రజాపక్షం/ నేలకొండపల్లి :** ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో ఈతకొట్టేందుకు వెళ్లి యువకుడు మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం... నేలకొండపల్లి మండల పరిధిలోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన రెడ్డిబోయిన హరికృష్ణ (32) తమ కుమారుడు శివరామ్‌ను తీసుకుని మంగళవారం గ్రామంలోని వ్యవసాయ బావిలో ఈతకొట్టేందుకు వెళ్లాడు. తొలుత హరికృష్ణ బావిలో దూకి ఈతకొడుతున్నాడు. కుమారునికి ఈత నేర్పుతానని చెప్పి బావిలో దిగమని అడిగాడు. కానీ కుమారుడు భయంతో రానన్నాడు. హరికృష్ణ ఈతకొడుతూ ప్రమాదవశాత్తు బావిలో మునిగి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. అప్పటి వరకు అందరితో కలివిడిగా ఉన్న హరికృష్ణ ఒక్కసారిగా మృత్యుఒడిలోకి చేరడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల రోదనలతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## క్లినికల్ శిక్షణ కోసం 21 లోగా దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు**

**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** ఇంటర్మీడియట్ ఎంఎల్‌టి ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు ఎంపికైన వారు రూ.1000 లు డిడి రూపంలో చెల్లించాలని ఆయన తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకుని ఎంపిక కాని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు రూ. 10లు పోస్టల్ స్టాంప్ అతికించిన సొంత చిరునామా కవర్, సర్టిఫికెట్ జిరాక్స్ కాపీని జతపరిచి జిల్లా కలెక్టరేట్‌లోని ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూన్ 21లోగా అందజేయాలని రవిబాబు కోరారు.

## కెటిఆర్‌ను కలిసిన లోకిరెడ్డి బన్ను



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** హైదరాబాద్‌లో నందినగర్‌లో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి, సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావుని మంగళవారం లక్ష్మీ పురం గ్రామానికి చెందిన యువనాయకులు లోకిరెడ్డి బన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేశారు.